# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## **ప్రాంతీయ వార్తలు**

**తేది : 08-10-2025** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **సమర్థవంతమైన నాయకత్వంతో పనిచేసే వారికి తెలంగాణ టిడిపి అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు.**

2. **ఆంధ్రప్రదేశ్‌లో వచ్చే ఏడాది జనవరి నుంచి 100 శాతం ఘన వ్యర్థాల నిర్వహణ చేపడతామని పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ తెలిపారు.**

3. **అంతరిక్ష పరిశోధనల పట్ల యువత ఆసక్తి పెంపొందించుకోవాలని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం డిప్యూటీ డైరక్టర్ గోపీకృష్ణ సూచించారు.**

4. **కురుపాంలో విద్యార్థుల అస్వస్థత ఘటనపై సమగ్ర విచారణ జరుగుతోందని ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై. సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.**

5. **తెలంగాణాలో భారీ వర్షాలకు జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్రబృందం ఈరోజు మెదక్ జిల్లాలో పర్యటిస్తుంది.**

==========================

గుంటూరు జిల్లా ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకులతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గత సాయంత్రం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర టీడీపీ అధ్యక్షుని ఎంపిక, పార్టీ సంస్థాగత నిర్మాణంపై చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, సమర్థవంతమైన నాయకత్వంతో పనిచేసే వారికి రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తామని పేర్కొన్నారు. తెలంగాణలో మండల అధ్యక్షుల నియామకాలు పూర్తి చేసుకుని పార్టీ కార్యకలాపాలను పెంచాలని దిశానిర్దేశం చేశారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్‌లో వచ్చే ఏడాది జనవరి నుంచి 100 శాతం ఘన వ్యర్థాల నిర్వహణ చేపడతామని పురపాలకశాఖ మంత్రి పి. నారాయణ తెలిపారు. పట్టణాల్లో మౌలిక వసతుల కల్పనపై మున్సిపల్ శాఖ అధికారులతో గుంటూరు జిల్లా మంగళగిరిలో నిర్వహించిన కార్యశాలలో ఆయన నిన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రెండేళ్లలో మున్సిపాల్టీల్లో 90 శాతం ఇళ్లకు తాగునీరు అందించేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు మున్సిపాలీల్లో ఘన, ద్రవ వ్యర్థాలు, మురుగునీటి వ్యవస్థ, రహదారులు, వీధి దీపాల నిర్వహణ పక్కాగా చేపట్టాలని

తెలిపారు. వచ్చే జూన్ నాటికి టిడ్కో ఇళ్ల నిర్మాణం వంద శాతం పూర్తి చేయాలని, ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

---------------------------

అంతరిక్ష పరిశోధనల పట్ల యువత ఆసక్తి పెంపొందించుకోవాలని ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి జిల్లా సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం – షార్ డిప్యూటీ డైరక్టర్ గోపీకృష్ణ అన్నారు. అంతర్జాతీయ అంతరిక్ష వారోత్సవాలు పురస్కరించుకుని ప్రకాశం జిల్లా ఒంగోలులోని స్థానిక కళాశాలలో మూడు రోజులపాటు నిర్వహించే అంతరిక్ష ప్రదర్శనలో భాగంగా గత సాయంత్రం స్పేస్ వాక్‌ను నిర్వహించారు. ఈ ర్యాలీని గోపీకృష్ణ ప్రారంభించారు. అంతరిక్షం పట్ల ప్రజల్లో ముఖ్యంగా యువతలో అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ స్పేస్ వాక్ కార్యక్రమం నిర్వహించామని ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ

వాయిస్..22 సెకన్లు

---------------------------

అస్వస్థత, అనారోగ్యానికి గురై విశాఖపట్నం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న కురుపాం గురుకుల పాఠశాల విద్యార్థినులను ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్ నిన్న పరామర్శించి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఈ సందర్భంగా వైద్యాధికారులను ఆదేశించారు. అనంతరం మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ, ఇప్పటి వరకు 53 మంది చికిత్స కోసం రాగా నిన్న 13 మంది డిశ్చార్జి అయ్యారని వెల్లడించారు. కురుపాం ఘటనపై అధికారుల బృందం విచారిస్తోందని, నివేదికల ఆధారంగా చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు.

---------------------------

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈనెల 16న శ్రీశైలంలో పర్యటిస్తారని భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు పివిఎన్ మాధవ్ తెలిపారు. నంద్యాల జిల్లా శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను ఆయన నిన్న దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి పర్యటించే శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాజకుమారితో కలిసి పరిశీలించారు. అనంతరం మాధవ్ మాట్లాడుతూ ..

వాయిస్..31 సెకన్లు

---------------------------

పోషకాహార మాసోత్సవాలలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా గురజాలలోని అంగన్వాడీ కేంద్రంలో నిన్న అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమగ్ర శిశు అభివృద్ధి సేవ పథకం– ఐసిడిఎస్ అధికారి అపరంజి జ్యోష్న పాల్గొన్నారు. పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవడం ద్వారా రక్తహీనతను నివారించవచ్చని ఈ సందర్భంగా ఆమె పేర్కొంటూ...

వాయిస్..25 సెకన్లు

---------------------------

తెలంగాణాలో భారీ వర్షాలకు పంటలతోపాటు రహదారులకు జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు

నియమించిన కేంద్రబృందం ఈరోజు మెదక్ జిల్లాలో పర్యటిస్తుంది. ఈ బృందంలో ఆర్థిక, వ్యవసాయ, రహదారులు, గ్రామీణాభివృద్ధి శాఖలకు చెందిన అధికారులతోపాటు నేషనల్ రిమోట్ సెన్సింగ్ విభాగం అధికారులు ఉన్నారు. కేంద్ర బృందం మెదక్, నిజాంపేట, రామాయంపేట, హవేలిఘనపూర్, పాపన్నపేట మండలాల్లోని వరద ప్రభావిత ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టం అంచనాలను నమోదు చేయనుంది. స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో నియమావళికి అనుగుణంగానే పర్యటన కొనసాగుతుందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

---------------------------

భారత గగన తలాన్ని అనునిత్యం కంటికి రెప్పలా కాపలా కాస్తూ... శత్రు కదలికలను నిశితంగా గమనించే భారత వైమానిక దళ ఆవిర్భావ దినోత్సవం ఈరోజు. 1932వ సంవత్సరంలో బ్రిటన్‌కు చెందిన రాయల్ వైమానిక దళానికి మద్దతుగా ఆ ఏడాది అక్టోబర్ 8వ తేదీన భారతీయ వైమానిక దళం ఏర్పాటైంది. అప్పటి నుండి ప్రతి ఏటా ఇదే రోజున వైమానిక దళ దినోత్సవం నిర్వహిస్తున్నారు. యుద్ధ సమయాల్లో శత్రువులపై మెరుపుదాడి చేయడంలో, ప్రకృతి విపత్తుల సమయంలో బాధితులను రక్షించడంలోను వాయుసేన అందిస్తున్న సేవలు నిరుపమానమైనవి.

---------------------------

ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" పేరుతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జాయింట్ కలెక్టర్ వై. మేఘ స్వరూప్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాల అమలు, పర్యవేక్షణ కోసం జిల్లా స్థాయి నోడల్ అధికారులను నియమించామన్నారు. ఈ దీపావళి వరకు నిర్వహించే ఈ కార్యక్రమాలలో జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలు, ఆయా రంగాలకు చేకూరే లబ్ది వంటి పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.

---------------------------

నైరుతి బంగాళాఖాతం, తమిళనాడు తీర ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం సముద్ర మట్టానికి 3.1 కిలో మీటర్ల ఎత్తులో విస్తరించి ఉందని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో ఈరోజు, రేపు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకావముందని వాతారవరణ శాఖ అధికారి ఎల్. నారాయణ తెలియజేస్తూ,

..వాయిస్.. 23 సెకన్లు

మరోవైపు తెలంగాణలో రానున్న 5 రోజులపాటు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు, కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

======================